మానేరు **జనత**®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

19.1.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 270 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## కివీస్ కొత్త చరిత్ర





# మునిసిపల్ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్

## వచ్చేనెల్లో నిర్వహణకు క్యాబినెట్ నిర్ణయం

- మేడారంలో సమావేశం.. కీలక నిర్ణయాలు
- 2027 గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు
- మెట్రో రెండో దశ భూసేకరణకు పచ్చజెండా
- 2,787 కోట్లు కేటాయించాలని నిర్ణయం
- పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు హైలెవల్ బ్రిడ్జి
- నిర్ణయాలను వెల్లడించిన పొంగులేటి

**జనతా న్యూస్, వరంగల్** : రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరిలో ఈ ఎన్నికలు జరపాలని నిర్ణయించింది. ఆదివారం ములుగు జిల్లా మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2 లో



**మేడారం పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

- సంప్రదాయ నృత్యాలతో ఆహ్వానించిన ఆదివాసీలు.. కాలినడకన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు రేవంత్‌రెడ్డి
- అభివృద్ధి పనులపై ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు.. బస్సులో తిరుగుతూ పరిశీలించిన సీఎం, మంత్రులు





## టీడీపీని దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి!

- తెలంగాణలో ఆ పార్టీ ఉండొద్దని
- కక్షకట్టి, నాయకత్వాన్ని దెబ్బకొట్టిన కేసీఆర్
- బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యిలో పాతిపెట్టాలి
- అదే ఎన్టీఆర్‌కు ఘనమైన నివాళి అవుతుంది
- ఎన్టీఆర్, వైఎస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో సంక్షేమం
- 2034 వరకూ అధికారంలో ఉంటాం
- ఖమ్మం జిల్లా మద్దులపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- కమ్యూనిస్టుల పోరాటాలే.. కాంగ్రెస్ సర్కారు చట్టాలు
- వారి సహకారంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

2

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

### కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది

- ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు
- బెంగాల్ ర్యాలీలో మోదీ



తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్‌లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు.

4





## యూనివర్సిటీల్లో కులవివక్ష తీవ్రం!

### ఐదేళ్లలో 118 శాతం పెరిగిన ఫిర్యాదులు..యూజీసీ వెల్లడి

విశ్వవిద్యాలయాల్లో కుల రక్కసి బుసలు కొడుతోంది. ఐదేళ్ల వ్యవధిలో యూనివర్సిటీలు, కాలేజీల్లో కుల ఆధారిత వివక్ష ఫిర్యాదులు 118.4% పెరిగాయి. ఈ మేరకు యూజీసీ పార్లమెంటరీ ప్యానెల్ సుప్రీంకోర్టుకు సమర్పించిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

4

## మీ పిల్లల చదువు ఏ దిశలో సాగుతోంది?

భారత్ - అమెరికా విద్యా విధానం ఒక ఉపాధ్యాయుడి అనుభవం ఆధారంగా సమగ్ర విశ్లేషణ

ప్రపంచం వేగంగా మారుతున్న ఈ కాలంలో విద్య కూడా దేశాల సరిహద్దులను దాటుతోంది. నేటి విద్యార్థి కేవలం ఒక రాష్ట్రం లేదా ఒక దేశపు సిలబస్‌కే పరిమితమయ్యే పరిస్థితి లేదు. భారత్‌లో చదువుతున్న విద్యార్థులు అమెరికా వంటి దేశాల విద్యా విధానాలపై ఆసక్తి చూపుతుంటే, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులు భారతీయ విద్యా వ్యవస్థలోని బలాలను గుర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు దేశాల విద్యా విధానాల మధ్య ఉన్న అసలు తేడాలను అర్థం చేసుకోవడం తల్లిదండ్రులు, విద్యార్థులకు ఎంతో అవసరం. విద్యా బోధనలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం, కలిగిన నేను ( యాంసాని శివకుమార్), తరగతి గది అనుభవం ఆధారంగా భారత్ మరియు అమెరికా విద్యా విధానాలను దగ్గరగా గమనిస్తూ, విద్యార్థులు ఏ దిశలో సిద్ధం కావాలో స్పష్టత ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను.





## క్రిమినల్స్ నుంచి రాష్ట్రాన్ని రక్షిస్తాను

### నైనీ టెండర్లు రద్దు.. సింగరేణి అధికారులకు ఆదేశాలిచ్చాను

- నిబంధనలు విధించింది సింగరేణి బోర్డే
- ఇందులో ప్రభుత్వానికి సంబంధంలేదు
- నీచ రాజకీయాలకు దిగజారేవాణ్ని కాదు
- కట్టుకథలు ప్రసారం చేస్తే ఊరుకోం
- గతంలో వైఎస్‌కు సన్నిహితుడిననేమో
- మీడియాతో ఉప ముఖ్యమంత్రి భట్టి



**జనతా న్యూస్, హైదరాబాద్** : ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ టెండర్లను రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అయితే బొగ్గు గని కోసం టెండర్లు పిలిచిందీ, టెండర్ నిబంధనలు విధించిందీ.. సింగరేణి పాలక మండలి మాత్రమేనని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. దేశంలోని ఇతర ప్రభుత్వరంగ

మిగతా 2 లో

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 19 జనవరి 2026


# క్రిమినల్స్ నుంచి రాష్ట్రాన్ని రక్షిస్తాను

మొదటి పేజీ తరువాయి



సంస్థలు బొగ్గు బ్లాకుల కోసం ఏ నిబంధనలు విధించాయో అధ్యయనం చేసి.. తిరిగి టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. "నైనీ కోల్ బ్లాక్ టెండర్లు పిలిచింది సింగరేణి సంస్థ, బోర్డు మాత్రమే. ఈ మాత్రం జ్ఞానం లేకుండా తోచింది రాయడం సరికాదు. టెండర్‌లో సైట్ విజిట్ నిబంధన పెట్టారని రాశారు. ఆ ప్రాంతం క్లిష్టతరమైన పరిస్థితుల్లో ఉన్నందున.. స్థలాన్ని పరిశీలించి టెండర్లు వేయాలనేది నిబంధన. చాలా సంస్థల్లో ఈ నిబంధనలున్నాయి" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికో, అధికార హోదాను అనుభవించడానికో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవ చేయడానికి, సమాజంలో మార్పు తేవాలన్న ప్రత్యేక లక్ష్యంతో వచ్చానని తెలిపారు. దారిదోపిడీదారులు, బందిపోట్ల నుంచి తెలంగాణ ఆస్తులు, వనరులను రక్షించి.. వాటిని ప్రజలకు అందజేయడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. నీచ, నికృష్టపు రాజకీయాల కోసం దిగజారిపోయే వీక్ క్యారెక్టర్ తనది కాదన్నారు.

### తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికే..

కట్టుకథ, పిట్టకథను అల్లి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికి కథనం రాశారని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆరోపించారు. ఎవరైనా నిజాయితీగా ఉండటమే కాదని, నిజాయితీగా కనిపించాలని వ్యాఖ్యానించారు. "రాష్ట్రంలో బొగ్గు గనుల కోసమే కొన్ని వార్తా కథనాలు వడ్డిస్తున్నారంటూ కథనం రాశారు. అందులో నా పేరు కూడా పెట్టారు. సింగరేణి కాలరీస్ ఆస్తులు, బొగ్గు గనులు తెలంగాణ ప్రజల ఆత్మ. ఆ ఆస్తులను, ఆత్మను కాపాడి.. భవిష్యత్తు తరాలకు అందించడమే నా లక్ష్యం. రాధాకృష్ణ లాగా ఏదిపడితే అది రాయను.. మాట్లాడను" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను ప్రత్యేక లక్ష్యం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, దారిదోపిడీగాళ్లు, గద్దల్లాంటివారు సమాజం మీదపడి. పీక్కుతింటుంటే.. ఆ దోపిడీ నుంచి ప్రజలను రక్షించడానికి వచ్చానని తెలిపారు. తన జీవితం ఎల్లప్పుడూ పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. కథనం రాసినవారికి ఎవరిమీదనో ప్రేమ ఉండొచ్చునన్నారు. గతంలో తాను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సన్నిహితంగా ఉండేవాడినని, అందుకు ఆయనపై కోపంతో తన మీద కథనం రాశారని ఆరోపించారు.

### కథనాలు అల్లి ప్రసారం చేస్తే ఊరుకోం..

బెన్‌ఫిట్ ఆఫ్ డౌట్ కింద నైనీ టెండర్లను రద్దు చేయాలని సింగరేణి సంస్థను ఆదేశించానని డిప్యూటీ సీఎం తెలిపారు. మీ ప్రయోజనం కోసం రాష్ట్రాన్ని, పాలనను, మంత్రులను, అధికారులను లాగుతామంటే చూస్తూ ఊరుకోం. ఏ చానల్ కూడా కథనాలు అల్లి.. ప్రసారం చేస్తామంటే (మంత్రి, ఐఏఎస్‌పై ప్రసారం చేసిన కథనాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ) ఊరుకోం. ముఖ్యమంత్రి, మంత్రులం రాష్ట్ర ప్రయోజనాల కోసం విస్తృతంగా పనిచేస్తున్నాం. చిల్లర కథనాలకు భయపడే వారెవరూ లేరు" అని భట్టివిక్రమార్క అన్నారు. తాను ఈ బాధ్యతల్లో ఉన్నంతకాలం దోపిడీదారులను, వ్యవస్థీకృతమైన క్రిమినల్స్‌ను తెలంగాణ ఆస్తులపై, వ్యవస్థలపై పడకుండా అడ్డుకుంటానన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

మీడియాకు వివరించారు. సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ధనసరి సీతక్కతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 27వ మంత్రిమండలి సమావేశం సమ్మక్క సారలమ్మలు కొలువై ఉన్న మేడారంలో నిర్వహించామన్నారు. రాష్ట్రంలోని 116 మునిసిపాలిటీలు, ఏడు మునిసిపల్ కార్పొరేషన్లు, 2,996 వార్డు సభ్యుల పదవీకాలం పూ-ర్తయినందున.. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. డెడికేషన్ కమిషన్ ఇప్పటికే నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు రోజుల క్రితం రిజర్వేషన్లు ఖరారు చేశామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న శివరాత్రి, ఆ మరుసటి రోజు రంజాన్ పండుగ, తదనంతరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నందున.. వీలైనంత తొందరగా ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.. వాటి ఏర్పాట్లకు సంబంధించి ఇప్పటినుంచే ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించామన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15లోగా ఆ కన్సల్టెన్సీ నుంచి నివేదిక వచ్చిన తర్వాత మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, టెంపుల్ సర్క్యూట్‌ను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు.

దేవాదాయ, రెవెన్యూ, అటవీ పర్యాటక, పురాతత్వ శాఖలు సంయుక్తంగా సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. మొత్తంగా మార్చి 31 నాటికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారన్నారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి మొదటి దశ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో ఇంతవరకు జరిగిన పురోగతిపై క్యాబినెట్ క్షుణ్ణంగా చర్చించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించిందన్నారు. అలాగే మెట్రో ఫేజ్-2ఏ లోని నాలుగు కారిడార్లు, ఫేజ్-2బీలోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రిమండలి నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.2,787 కోట్ల అంచనా వ్యయమయ్యే భూసేకరణ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిందని చెప్పారు. దీంతోపాటు 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూకేటాయింపులు చేశామని వెల్లడించారు. నల్లగొండలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్మించే కార్పొరేట్ ఆఫీసుకు, పాలమూరులో కట్టే మరో కార్పొరేట్ ఆఫీసు నిర్మాణానికి సంబంధించి భూకేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు ఒకచోట 20 కుంటలు, మరోచోట 17 కుంటలు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామన్నారు. ఇక హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్ మండలంలో ఎకో టౌన్ డెవలటచవతీతీచపమెంట్ కోసం టీజీఐఐసీకి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం



తెలిపామన్నారు. హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు సుమారు 9 కిలోమీటర్ల రోడ్డు ప్రాంతంలో కొత్తగా హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని అన్నారు.

### కుంభమేళాను తలపించేలా మేడారం జాతర..

మేడారం దేవాలయ అభివృద్ధికి సుమారు 19 ఎకరాలు కేటాయించామని, మరో 21 ఎకరాలను సేకరించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో మేడారాన్ని తిరుపతి, కుంభమేళాను తలపించేలా చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా కాలేజీలో 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీలో మరో 28 కొత్త పోస్టుల మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్టుకు కూడా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. అలాగే రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మట్టిరోడ్లు కనిపించవన్నారు. హ్యామ్ రోడ్లకు సంబంధించి దాదాపు 6వేల కిలోమీటర్ల పనులను వేగవంతం చేయాలని, ఆర్అండ్‌బీ ద్వారా త్వరగా పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కొత్తగా పొట్లాపూర్ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్టు చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపడంతోపాటు 7500 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించనున్నట్లు పేర్కొన్నారు. రూ.143 కోట్ల అంచనా వ్యయంతో దీనిని నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. అలాగే జంపన్నవాగులో నిరంతరం నీరు ప్రవహించేలా రామప్ప చెరువు నుంచి పైప్‌లైన్ వేస్తామని సీఎం ప్రకటించం సంతోషకరమన్నారు.

### హైదరాబాద్ అవతల తొలిసారిగా క్యాబినెట్ భేటీ

మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో నిర్వహించారు. ఈ భేటీ కోసం హరిత హోటల్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివ్షచవతీతీచసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్‌ండ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, వివేక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు విదేశీ పర్యటనలో ఉండటంతో, దామోదర రాజనర్సింహ ఇతర కారణాలతో హాజరుకాలేకపోయారు. సీఎం రేవంత్, మంత్రులు ఆదివారం రాత్రి మేడారం హరిత హోటల్‌లోనే బస చేశారు. సోమవారం ఉదయం సీఎం కుటుంబ సమేతంగా వన దేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లిస్తారు. పునర్నిర్మించిన గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు. సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మేడారం రావడం, భక్తుల రాక పెరిగిన నేపథ్యంలో 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మేడారం పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ములుగు, జనవరి 18 :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. మంత్రులతో కలిసి బస్సులో జంపన్నవాగు, ఇతర ప్రాంతాల మీదుగా ప్రయాణించారు. అనంతరం అక్కడే రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి మేడారం నుంచి పాదయాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆయన హామీ ఇచ్చిన మేరకు రూ.150 కోట్లతో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేపట్టారు. వీటిని ప్రారంభించేందుకు సీఎం మేడారం పర్యటన చేపట్టారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో హెలికాప్టర్‌లో సీఎం మేడారానికి చేరుకున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు ఆదివాసీలు డోలు వాయిద్యాలు, కొమ్ము బూరలు, కోయ నృత్యాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. తర్వాత అంతా కాలినడకన కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసుల నుంచి సీఎం గౌరవ వందనం స్వీకరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జాతర అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. సాయంత్రం ఆరుగంటల సమయంలో మంత్రులతో కలిసి బస్సులో అభివృద్ధి పనులను పరిశీలిస్తూ జంపన్న వాగు మీదుగా స్తూపం వరకు వెళ్లి.. వెనక్కి తిరిగి హరిత హోటల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ సుందరీకరణ పనులను పరిశీలించి, మంత్రులతో కలిసి ఫొటోలు దిగారు.

# టీడీపీని దెబ్బతీసిన బీఆర్ఎస్‌ను బొందపెట్టాలి!

**తెలంగాణలో ఆ పార్టీ ఉండొద్దని కక్షకట్టి, నాయకత్వాన్ని దెబ్బకొట్టిన కేసీఆర్**
**బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యిలో పాతిపెట్టాలి**
**ఊర్లలో ఆ పార్టీ దిమ్మెలు కూలాలి**
**అదే ఎన్టీఆర్‌కు ఘనమైన నివాళి అవుతుంది**
**ఎన్టీఆర్, వైఎస్సార్ స్ఫూర్తితో తెలంగాణలో సంక్షేమం**
**అందుకు మంత్రివర్గ సహచరులు సహకరిస్తున్నారు**
**మునిసిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరాలి**
**2034 వరకూ అధికారంలో ఉంటాం**
**ఖమ్మం జిల్లా మద్దులపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి**
**కమ్యూనిస్టుల పోరాటాలే.. కాంగ్రెస్ సర్కారు చట్టాలు**
**వారి సహకారంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం**
**బీజేపీతో దేశానికి ప్రమాదం.. సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**కొత్తగూడెం, జనవరి 18 :** ఎన్టీఆర్, వైఎస్సార్‌లను ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అందుకు సహచర మంత్రులు తనకు సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా, వారి కుటుంబాలు వేరే పార్టీలో ఉన్నా.. ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికే చాటి చెప్పిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని సగర్వంగా చెబుతున్నానని రేవంత్ పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అప్పట్లో ఆయన రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అలాగే రైతులు, పేదల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతగానో పాటుపడ్డారన్నారు. సంక్షేమ పథకాల అమలులో వీరిద్దరి పేర్లు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో రూ.362 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల, శ్రీహరితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అదే నందమూరి తారకరామారావుకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్‌కు అభిమానులు, నారా చంద్రబాబుకు సహచరులు, అనుచరులు ఉన్నారని చెప్పారు. తెలంగాణలో తెలుగుదేశం ఉండొద్దని కక్ష కట్టి.. ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీసిన చంద్రశేఖర్‌రావును, బీఆర్ఎసను సమూలంగా వందమీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలని, ఊర్లలో బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలని పేర్కొన్నారు. అప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందని సీఎం చెప్పారు. బీఆర్ఎసను బొంద పెట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి (జనవరి 18) విషాదకరమైన రోజని సీఎం రేవంత్ చెప్పారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలి, వారి కళ్లలో ఆనందం చూడాలని రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఎన్టీఆర్.. పేదలకు తెల్ల అన్నం తినే అవకాశం కల్పించారని తెలిపారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన పథకాన్ని.. నేడు ఇంకా వినూత్నంగా పేదలకు అందుబాటులోకి తీసుకెళ్లేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కష్టపడి పనిచేస్తున్నారని రేవంత్ చెప్పారు. రాష్ట్రంలో 3.15 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు రావాలంటే ఉన్నోళ్లు ఎవరైనా చనిపోవాలన్న పరిస్థితి ఉండేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికీరేషన్ కార్డు అందేలా చూస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రాని పేదవారు ఉంటే కార్డు ఇవ్వాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూచించారు. ఇక 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన వెంటనే తొలి సంతకాన్ని రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే ఫైలుపై పెట్టిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రేవంత్ అన్నారు. నాడు ఏడు గంటల ఉచిత కరెంటుతో ప్రారంభమైన పథకం నేడు పేదలు, రైతులకు అవసరమైన 30 లక్షల పంపుసెట్లకు 24 గంటలూ ఉచిత విద్యుత్తు అందించే స్థాయికి చేరిందని చెప్పారు.

అలాగే 55 లక్షల పేదల కుటుంబాలకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇస్తున్నామన్నారు. తెలంగాణ వచ్చిన పదేళ్లలో కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం అని ఊరించాడని, ఎవరికైనా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన గృహనిర్మాణ శాఖను పునరుద్ధరించి.. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో ప్రతి పేదవాడికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పేదవాళ్ల కళ్లలో ఆనందం చూడడానికి 4.50 లక్షల ఇళ్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు. పదేళ్లు చంద్రశేఖర్‌రావు చేతికి రూ.20 లక్షల కోట్లు వచ్చాయని.. అవి ఎక్కడికి పోయాయో తెలియదని చెప్పారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఇళ్లు కట్టి ఉన్నా పదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లకు దక్కేవని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి పేదవాడికీ ఇల్లు మంజూరు చేసి ఆత్మగౌరవంతో బతికేలా పథకం కొనసాగిస్తోందన్నారు. ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బీఆర్ఎస్ నేతలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నాడు మాయలేడి రూపంలో నేడు సోషల్ మీడియా రూపంలో వస్తున్నారన్నారు.

### 2034 వరకు అధికారం కాంగ్రెస్‌దే..

1994 నుంచి 2004 వరకు టీడీపీ అధికారంలో ఉందని, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందని, 2014-2023 వరకు బీఆర్ఎస్ ఉందని.. 2023 నుంచి 2034 వరకు కాంగ్రెసే అధికారంలో ఉంటుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందుతోందని, 70 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఆడబిడ్డ చేతిలో నగదు ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రూ.350 కోట్లు వెచ్చించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామని వివరించారు. రూ.27 వేల కోట్లు సున్నా వడ్డీ కింద రుణాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నర్సింగ్ విద్యార్థులకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. 40 ఏళ్ల నుంచి రావణకాష్ఠంలా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జనగణన, కులగణన చేసి.. ఆ దామాషా ప్రకారమే రాజకీయ అవకాశాలు, నిధుల కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో ఎన్నో విజయాలు సాధించామని, సామాజిక సమస్యలు పరిష్కరించామని, సంక్షేమ పథకాలు అమలు చేశామని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపించడానికి భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించుకుంటున్నామని



వివరించారు

### అదృష్టం కలిసొచ్చింది.. అయినా అందరి సహకారంతో..

'రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి. చిన్న చిన్న విషయాలు ఏమున్నా అంతర్గత సమావేశాల్లో మాట్లాడుకోవాలి' అని రేవంత్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా, రాష్ట్ర అధ్యక్షుడు ఎవరికి బీఫాం ఇస్తే వారి గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని, అవి బేదాభిప్రాయాలుగా మారకూడదని అన్నారు. "కొన్నిసార్లు అవకాశం ఆలస్యంగా వస్తుంది. కొన్నిసార్లు తొందరగా కూడా వస్తుంది. నాకు అదృష్టం కలిసొచ్చింది. నా కంటే అనుభవజ్ఞులు ఉన్నా.. ఏ మంత్రి పదవీ చేపట్టకుండానే రాజకీయ జీవితంలో 18వ ఏట అడుగుపెట్టే సమయానికే ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం దక్కింది. కష్టాన్ని నమ్ముకుని, క్రమశిక్షణతో పని చేస్తే పార్టీ పెద్దలు నాకు సీఎంగా అవకాశం ఇచ్చారు. సీనియర్లు ఉన్నా, ప్రభుత్వాన్ని నడపడంలో అందరూ నాకు పూర్తిగా సహకరించారు. దిగ్విజయంగా రెండేళ్లు పాలన సాగించాం. మునిసిపల్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో నూటికి నూరుశాతం కాంగ్రెస్ ఎజెండా ఎగరాలి. బీఆర్ఎసను బొందపెట్టాలి. బీజేపీ ఆనవాళ్లు కూడా ఖమ్మం జిల్లాలో లేవు. గత ప్రభుత్వం భద్రాచలం ఆలయానికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులివ్వడంతో భూ సేకరణ కూడా పూర్తయింది. త్వరలోనే భద్రాచలం ఆలయాన్ని అయోధ్య రామ మందిరాన్ని తలపించేలా నిర్మాణం చేసుకుందాం" అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

# విద్య--వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం



**నర్సింగ్ కళాశాలలో జపనీస్ జర్మన్ భాషల బోధన**

**జేఎన్టీయూ, 100 పడకల ఆసుపత్రి, మున్నేరు--పాలేరు లింక్ కెనాల్‌కు శంకుస్థాపనలు**

**ఏదులాపురం, జనవరి 18 :** విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ--హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. అలాగే కూసుమంచిలో 45 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి భవనానికి, 162 కోట్ల 54 లక్షల వ్యయంతో చేపట్టనున్న మున్నేరు--పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 25 కోట్ల రూపాయలతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో 19 కోట్ల 90 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డును సీఎం ప్రారంభించారు. నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, విద్య మరియు వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య రంగాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వైద్య రంగంలో విధుల నిర్వహణలో బాధ్యత ఎంతో కీలకమని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారి తీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నర్సింగ్ విద్యార్థులకు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని సీఎం తెలిపారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో నర్సుల కొరత తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని, జపాన్‌లో ఏజింగ్ సమస్య కారణంగా మన నర్సింగ్ విద్యార్థులకు అధిక వేతనాలతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో నర్సింగ్ కళాశాలల్లో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఈ విషయమై జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకుందని వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నర్సింగ్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. రెవెన్యూ--హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను కూడా ఆధునిక సాంకేతికతతో నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబురాలు

**భవిష్యత్‌లో మరిన్ని వినూత్న కార్యక్రమాలు: మంత్రి జూపల్లి**



**హైదరాబాద్, జనవరి 18 :** ఈయేడు హైదరాబాద్ వేదికగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సంక్రాంతి సంబురాలు ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిశాయి. ఈ సంబురాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ప్రతియేటా నిర్వహించే కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌కు తోడు అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల నుంచి వచ్చిన నిపుణుల సహకారంతో నిర్వహించిన హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, డ్రోన్ షోల్లో ప్రజలు ఉత్సాహంతో పాల్గొన్నారు. పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్స్ వేడుకలు, గోల్కొండ గోల్ఫ్ కోర్సు మైదానం కేంద్రంగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్స్ విజయవంతంగా జరిగాయి. ప్రజల విస్తృత భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో సంక్రాంతి సంబురాలు అత్యంత విజయవంతంగా ముగిశాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.

## కాంగ్రెలో చేరి తప్పటడుగు వేశా

**ఆ పార్టీతో వెంట్రుక మందం ప్రయోజనం జరగలేదు**

**మూడుసార్లు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్‌ను మరవలేను**

**మునిసిపల్ ఎన్నికల్లో కారుకే ప్రచారం: మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, జనవరి 18 :** "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నియోజకవర్గ ప్రయోజనాల దృష్ట్యా ఆ పార్టీలో చేరాల్సి వచ్చింది. దానితో వెంట్రుక మందం ప్రయోజనం జరగలేదు. తప్పటడుగు వేశా" అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరులో కార్యకర్తలు, కుల సంఘాలు, కాలనీల సంఘాలతో ఆయన అంతర్గతంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడారు. కన్నతల్లిలా ఆదరించి మూడు సార్లు టికెట్ ఇచ్చిన బీఆర్ఎచవతీచసను మరవలేనని, పార్టీ నుంచి నిలబడిన అభ్యర్థుల గెలుపునకు తాను సైతం ప్రచారానికి వస్తానని పేర్కొన్నారు. అందరం కలిసి కష్టపడదామని, అభ్యర్థుల గెలుపునకు కృషి చేద్దామని, ఇందుకు కార్మిక, కుల సంఘాలు, పెద్దలందరూ సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ తరఫున నిలబడిన 104 మంది కౌన్సిలర్లను గెలిపించుకుందామని చెప్పారు. ఇందుకు కావాల్సిన వనరులు సమకూరుస్తామని తెలిపినట్టు సమాచారం. సాధ్యమైనంత వరకు సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి ప్రచారం చేస్తారని, తాను కూడా కలిసి పని చేస్తానని మహిపాల్‌రెడ్డి అన్నారు.

## మజ్లిస్‌తో దేశానికి ప్రమాదం

**రాజకీయాల్లో మార్పు రావాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**హైదరాబాద్, జనవరి 18 :** మజ్లిస్ పార్టీ నుంచి మన దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. ఈ పరిణామం ఒక్క హైదరాబాద్‌కో, తెలంగాణకో మాత్రమే పరిమితం కాలేదని, కాంగ్రెస్ పాలనలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు వైద్యులు, పారామెడికల్ నిపుణులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో గుణాత్మక మార్పు రావాలని, ఆ మార్పు తీసుకురావాల్సిన బాధ్యత మేధావులపై ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కొత్త రాజకీయ సంస్కృతిని తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎసలు తమ విధానాలను ప్రజలకు వివరించలేక, బూతుల రాజకీయాలతో కాలం గడుపుతున్నాయని మండిపడ్డారు. జాతీయ అంశాలపై సీఎం రేవంత్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. 'సర్' వంటి జాతీయ అంశాలపై రేవంత్‌వ్యాఖ్యలు ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని విమర్శించారు.

**పన్నులు కట్టని వారితో కలపొద్దు: విశ్వేశ్వర్ రెడ్డి**

ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా జీహెచ్ఎంసీలో డివిజన్లను విభజించడం సరికాదని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. పన్నులు కట్టేవారిని.. కట్టనివారితో కలపొద్దని సీఎం రేవంత్‌కు విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిభట్ల, తుక్కుగూడ, రాజేంద్రనగర్, శంషాబాద్, బండ్లగూడ మునిసిపాలిటీలను చార్మినార్ జోన్‌లో విలీనం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. తాము పన్నులు కడుతుంటే, పాతబస్తీలో ఖర్చు ఎలా చేస్తారని ప్రశ్నించారు.

## కర్ల రాజేశ్ కుటుంబానికి న్యాయం చేయండి

**రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా కోరిన కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్, జనవరి 18 :** పోలీస్ కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేశ్ కుటుంబానికి న్యాయం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో దళితులపై దారుణాలు జరుగుతున్నాయని, ఇటువైపు కొంచెం చూడాలని ఎక్స్ వేదికగా కోరారు. అధికారం చేపట్టి రెండేళ్లైనా రోహిత్ వేముల చట్టాన్ని ప్రవేశపెట్టలేదని, దానికి ఎంత సమయం పడుతుందో చెప్పాలన్నారు. దళితులపై ప్రేమను మాటల ద్వారా కాకుండా చేతల్లో చూపించాలని ఆమె పేర్కొన్నారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్లు కాదంటే అగ్నిగుండమే

**బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**బర్కత్‌పుర, జనవరి 18 :** బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే మునిసిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలని, లేకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. దీనిపై హైకోర్టు తీర్పు రాకముందే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. త్వరలో మునిసిపల్ ఎన్నికలు నిర్వహిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను నిరసిస్తూ ఈ నెల 20 నుంచి ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్‌అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్-బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 14 బీసీ సంఘాల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. బీసీలను దగా చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలకు వెళ్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 121 మునిసిపాలిటీల్లో బీసీలకు 38 కేటాయించి దగా చేశారని, జనాభా ప్రకారం 68 మునిసిపాలిటీలు కేటాయించాలన్నారు. 10 నగర పాలక సంస్థల్లో బీసీలకు మూడింటిని మాత్రమే కేటాయించినా విపక్ష పార్టీలు నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు బలంగా ఉందని, సర్కారు బలమైన వాదనలు వినిపించకపోతే రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## ప్రజా ప్రభుత్వ హయాంలోనే ఖమ్మం జిల్లా అభివృద్ధి

**ఇందిరమ్మ ఇండ్లు, సాగునీటి ప్రాజెక్టులతో పేదల జీవితాల్లో మార్పు**

**మున్నేరు--పాలేరు లింక్ కెనాల్‌తో సాగునీటి భద్రతకు బాట**

**ఏదులాపురం, జనవరి 18 :** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఖమ్మం జిల్లా అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బంగాళాఖాతంలో వృథాగా కలిసిపోతున్న మున్నేరు నది జలాలను వినియోగించుకునే దిశగా మున్నేరు--పాలేరు లింక్ కెనాల్‌ను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని మంత్రి తెలిపారు. 9.6 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్ ద్వారా మున్నేరు నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించేందుకు 162 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ లింక్ కెనాల్ పూర్తయితే నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని లక్షా యాభై వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, రైతులకు శాశ్వత సాగునీటి భద్రత లభిస్తుందని వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం అందించేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి ప్రారంభించి లక్షలాది పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేరుస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. భద్రాచలంలో శ్రీరామచంద్రమూర్తి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇంటి హక్కు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సాగునీటి రంగంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. మున్నేరు--పాలేరు లింక్ కెనాల్‌తో పాటు సీతారామ ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు అభివృద్ధి పనులకు అండగా నిలిచిందని, అదే స్ఫూర్తితో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు ఘన విజయం అందించాలని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మంత్రులందరూ సమిష్టిగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. సాగునీరు, గృహ నిర్మాణం, విద్య, వైద్య రంగాల్లో చేపట్టిన ఈ కార్యక్రమాలు రానున్న రోజుల్లో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

## రేవంత్ టీడీపీ పాట వెనుక కుట్ర


**బీజేపీతోనూ చీకటి ఒప్పందం: కేటీఆర్**



**హైదరాబాద్, జనవరి 18 :** కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక ఉన్న అసలు కుట్ర బయటపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండేళ్లుగా తన పాత బాసు ఆదేశాల మేరకే తెలంగాణకు తీరని నష్టంచేసేలా జల హక్కులను కాలరాశారని, ఆయన చేసిన ప్రకటనతో నిజస్వరూపం బట్టబయలైందని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, రేవంత్‌రెడ్డి ఏ క్షణమైనా దాన్నుంచి బయటకు దూకేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్నారు. బీఆర్ఎసను రాజకీయంగా ఎదుర్కోలేక ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ, మరోవైపు తెలంగాణ ప్రజలు తిరస్కరించిన టీడీపీని తిరిగి ఈ గడ్డపైకి తెచ్చేందుకు సీఎం పన్నాగం పన్నుతున్నారని ఆరోపించారు.

## ఎన్టీఆర్ ద్వేషించిన కాంగ్రెస్‌లో చేరిన ద్రోహి రేవంత్

**ద్రోహబుద్ధి ఆయన డీఎన్ఏలోనే ఉంది: హరీశ్‌రావు**



**హైదరాబాద్, జనవరి 18 :** "ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులతో పట్టుబడ్డ ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి. ఎన్టీఆర్ తన జన్మంతరం ద్వేషించిన కాంగటచవతీతీచస్రలో చేరిన రేవంత్ టీడీపీకి ద్రోహం చేశారు. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం ద్రోహబుద్ధి అనేది ఆయన డీఎన్ఏలోనే ఉంది. ఖమ్మంలో సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం" అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడమంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమేనని, ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా? అని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను వ్యతిరేకిస్తుంటే.. రేవంత్‌మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నారని, టీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం వెనుక మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు.




# యూనివర్సిటీల్లో కులవివక్ష తీవ్రం!

## ఐదేళ్లలో 118 శాతం పెరిగిన ఫిర్యాదులు..యూజీసీ వెల్లడి

**న్యూఢిల్లీ :** విశ్వవిద్యాలయాల్లో కుల రక్కసి బుసలు కొడుతోంది. ఐదేళ్ల వ్యవధిలో యూనివర్సిటీలు, కాలేజీల్లో కుల ఆధారిత వివక్ష ఫిర్యాదులు 118.4% పెరిగాయి. ఈ మేరకు యూజీసీ పార్లమెంటరీ ప్యానెల్ సుప్రీంకోర్టుకు సమర్పించిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2019-20లో నమోదిత ఘటనలు 173 ఉండగా.. ఆ సంఖ్య 2023-24 నాటికి 378కి పెరిగింది. 2019-20, 2023-24 మధ్య 704 విశ్వవిద్యాలయాలు, 1,553 కాలేజీల్లోని ఈక్వల్ ఆపర్చునిటీ సెల్స్ (ఈవోసీ), ఎస్సీ/ఎస్టీ విభాగాల నుంచి యూజీసీకి 1,160 ఫిర్యాదులు అందగా.. వీటిల్లో 1,052 ఫిర్యాదులను (90.68%) పరిష్కరించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ మధ్య కాలంలో పెండింగ్ కేసుల సంఖ్య 18 నుంచి 108కి పెరిగాయని యూజీసీ డేటా వెల్లడించింది. ఎస్సీ/ఎస్టీ, ఈవోసీ విభాగాల పనితీరుపై విద్యార్థుల్లో అవగాహన పెరగడమే ఫిర్యాదుల పెరుగుదలకు కారణమని యూసీజీ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఈ విభాగాలు కేసులను చురుగ్గా పరిష్కరిస్తున్నాయన్నారు.

# నాన్నా.. నాకు చావాలని లేదు.. వచ్చి కాపాడు!

**నీళ్లలో మునిగిపోతున్నాను.. ఎవరైనా రక్షించండి**
**70అడుగుల గోతిలో పడ్డ ఓ యువకుడి ఆర్తనాదాలు**
**పొగమంచు వల్ల నీళ్లున్న గోతిలోకి దూసుకెళ్లిన కారు**
**నోయిడాలో ప్రమాదం..యువకుడి అరుపులు వినిపిస్తున్నా పొగమంచులో కారును కనిపెట్టలేకపోయిన పోలీసులు**



**నోయిడా :** ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో 70 అడుగుల లోతున్న ఓ భారీ గోతిలో పడి యువరాజ్ మెహతా(27) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చనిపోయాడు. గురుగ్రామ్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డాటా అనలిస్టుగా పనిచేస్తున్న యువరాజ్ శుక్రవారం రాత్రి ఆఫీసు నుంచి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. దట్టమైన పొగమంచు కారణంగా ఏమీ కనిపించక ఆయన కారు రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి దూసుకెళ్లింది. అది పూర్తిగా నీళ్లతో నిండి ఉండటంతో మునిగిపోయింది. కారుతో సహా నీళ్లలో పడ్డ యువరాజ్ బయటకు రాలేక సాయం కోసం ఎంతగానో అరిచాడు. వెంటనే తండ్రికి, స్నేహితుడికి ఫోన్ చేశాడు. "నేను మునిగిపోతున్నాను. నాకు చావాలని లేదు. కాపాడండి" అని వేడుకున్నాడు. తండ్రి, పోలీసులు నిమిషాల వ్యవధిలోనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అయితే, యువరాజ్ అరుపులు వినిపిస్తున్నప్పటికీ చీకటి అందునా పొగమంచు వల్ల ఏమీ కనిపించకపోవడంతో వారు ఆ నీళ్లలో కారు ఎక్కడ ఉందన్నది గుర్తించలేకపోయారు. యువరాజ్‌తో సహా కారు పూర్తిగా మునిగిపోయింది. ఐదు గంటల తర్వాత కారును గుర్తించి వెలికితీశారు. యువరాజ్ మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపించారు. గుంత ఉన్న దగ్గర రోడ్డుపై రిఫ్లెక్టర్లు, సైన్ బోర్డులు పెట్టాలని ఎన్నోసార్లు కోరినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. కాగా, అధికారులు కారును వెలికితీసిన తర్వాత ఆ గోతిని భవన వ్యర్థాలు, రాళ్లతో పూడ్చేశారు.

# చార్‌ధామ్ ఆలయాల్లో సెల్‌ఫోన్లు, కెమెరాలపై నిషేధం!




**డెహ్రాడూన్ :** చార్‌ధామ్ యాత్రలో ఆలయాల్లోకి సెల్‌ఫోన్లు, కెమెరాలను అనుమతించరాదని నిర్ణయించారు. ఆలయాల్లోకి వీటిని అనుమతించడం వల్ల దర్శన సమయాల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా మేజిస్ట్రేట్‌లు, సీనియర్ ఎస్పీల సమావేశంలో దీనిపై సమీక్షించారు. దర్శనానికి వెళ్లే సమయంలో భక్తులు మొబైల్ ఫోన్లు, కెమెరాలను వెలుపల సిబ్బందికి అప్పగించాలని అధికారులు తెలిపారు. ఇకపై ఆలయం బ్యాక్‌గ్రౌండ్‌లో ఫొటోలు, వీడియోలు తీసుకోవడానికి మాత్రమే అనుమతిస్తారని, ఆలయం లోపలికి మాత్రం ఫోన్లు, కెమెరాలను అనుమతించబోరని స్పష్టం చేశారు. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను గత ఏడాది 50 లక్షలకు పైగా భక్తులు సందర్శించారని, ఈ ఏడాది కూడా యాత్ర సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

**కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది**
**ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు**
**బెంగాల్ ర్యాలీలో మోదీ**



**సింగూరు/కలియాబోర్ :** తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్‌లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం. మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్‌పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్‌కు చెందిన రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు. రాజకీయ ప్రయోజనాలు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీఎంసీ ప్రభుత్వం చొరుబాటుదారులకు మద్దతు ఇస్తూ దేశ భద్రతను ప్రమాదంలోని నెడుతోందని మోదీ ఆరోపించారు. నకిలీ పత్రాలతో బెంగాల్‌లో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను తరిమికొడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో రూ.830 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు ఢిల్లీ, వారాణసీ, చెన్నైలను కోల్‌కతాను అనుసంధానం చేసే మూడు అమృత్ భారత్ రైళ్లను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అస్సాంలోని కలియాబోర్‌లో మోదీ ప్రసంగిస్తూ అస్సాంలోకి పెద్దఎత్తున వచ్చిన చొరుబాటుదారులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి భూములను అప్పగించిందని మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారికి దశాబ్దాల తరబడి రాష్ట్రంలో ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. 'చొరుబాటుదారులు జనాభా సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. సంస్కృతిపై దాడి చేస్తున్నారు. యువత ఉద్యోగాలను లాక్కుంటున్నారు. ఇది అస్సాంతో పాటు దేశ భద్రతకు తీవ్రముప్పుగా పరిణమించింది' అని మోదీ పేర్కొన్నారు. చొరుబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బీజేపీ ప్రభుత్వం అస్సాం సంస్కృతిని కాపాడుతోందన్నారు. నాగావ్ జిల్లాలో రూ.6,957 కోట్లతో చేపట్టనున్న కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు.

# కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..8 మంది జవాన్లకు గాయాలు

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్ కిశ్త్‌వాడ్ జిల్లా సొన్నార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 8 మంది జవాన్లు గాయపడ్డారు. జైష్ ఎ మహ్మద్‌కు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారం అందుకున్న సైనికులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. మరోవైపు, పంజాబ్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు పాకిస్థాన్ పన్నిన కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. భారత్-పాక్ సరిహద్దుకు సమీపంలోని నరోత్ జైమల్ సింగ్ ప్రాంతంలో పఠాన్‌కోట్ పోలీసులు, కేంద్ర నిఘా సంస్థలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో మూడు ఏకే-47 రైఫిళ్లు, ఐదు మ్యాగజీన్లు, టర్కీ, చైనా దేశాలలో తయారైన రెండు పిస్టళ్లు, వాటికి సంబంధించిన రెండు మ్యాగజీన్లు, 98 తూటాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, జమ్మూకశ్మీర్‌లోకి క్రిప్టో కరెన్సీ రూపంలో విదేశీ నిధులు తరలిస్తున్నారని భద్రతా సంస్థలు గుర్తించాయి.



# అక్టోబరు నుంచి లో-ఫ్లోర్ సిటీ బస్సులు

## బస్సుల తయారీ నిబంధనల్లో కేంద్రం మార్పులు




**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఉన్న సిటీ బస్సుల్లో ఇకపై ప్రయాణం మరింత సులభతరం కానుంది. అక్టోబరు నుంచి తయారయ్యే అన్ని నగర బస్సులను తప్పనిసరిగా 'లో-ఫ్లోర్' (తక్కువ ఎత్తు కలిగిన నేల) విధానంలోనే రూపొందించాలని కేంద్ర రవాణాశాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన ముసాయిదా నోటిఫికేషన్ ప్రకారం, 9 మీటర్లు అంతకంటే ఎక్కువ పొడవు ఉన్న నగర బస్సుల ఫ్లోర్ ఎత్తు నేల నుంచి 400 మి.మీ. మాత్రమే ఉండాలి. ఏప్రిల్ 1 నుంచి మార్కెట్‌లోకి వచ్చే కొత్త మోడళ్లకు, అలాగే ప్రస్తుతం అందుబాటులో ఉన్న మోడళ్లకు అక్టోబరు 1నుంచి ఈ నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం నగరాల్లో నడుస్తున్న అధిక ఎత్తు (హై-ఫ్లోర్) బస్సుల వల్ల వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారు. ఎత్తైన మెట్లు, ఇరుకైనదారులు ప్రయాణాన్ని భారంగా మారుస్తున్నాయి. లో-ఫ్లోర్ బస్సుల వల్ల ఈ సమస్యలు తొలగిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

# భార్యనే అక్కగా చూపి టోకరా!

**మహిళా టెకీకి రూ.1.75 కోట్ల మస్కా**
**మ్యాట్రిమొని వెబ్‌సైట్ ద్వారా పరిచయం**
**715 కోట్ల ఆస్తులున్న పారిశ్రామికవేత్తనంటూ ఎర**
**నమ్మించేందుకు కుటుంబమంతా రంగంలోకి**
**కలిసి వ్యాపారం చేద్దామంటూ బ్యాంకుల్లో అప్పులు**
**సోషల్ మీడియా ఖాతాల్లో బయటపడిన అసలు రంగు**



**బెంగళూరు :** ఆన్‌లైన్ వివాహ పరిచయ వేదిక ద్వారా పరిచయమైన మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పెళ్లి కాలేదని నమ్మించేందుకు భార్యనే అక్క గా పరిచయం చేసి రూ.1.75 కోట్లు దోచుకున్నాడు. ఈ మోసంలో కుటుంబ సభ్యులందరినీ భాగస్వాములను చేశాడు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగరంలోని వైట్‌ఫీల్డ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యువతికి గతేడాది మార్చిలో మ్యాట్రిమోని వెబ్‌సైట్ ద్వారా విజయ్‌రాజ్‌గౌడ పరిచయమయ్యాడు. తాను పారిశ్రామికవేత్తనని, రూ.715 కోట్ల ఆస్తులున్నాయని నమ్మించాడు. విజయరాజ్‌గౌడకు అప్పటికే సౌమ్యతో పెళ్లి కాగా.. వీరికి ఓ బిడ్డ ఉంది. అయితే, సౌమ్యను తన అక్కగా యువతికి పరిచయం చేశాడు. యువతిని కెంగేరికి పిలిపించుకుని కుటుంబసభ్యులను పరిచయం చేశాడు. వారంతా కలిసి పెళ్లికి సంబంధించిన అంశాలు చర్చించారు. తన తండ్రి రిటైర్డ్ తహసీల్దార్ అని నమ్మించాడు. కోడలిని బాగా చూసుకుంటామని, కట్నంగా ఇచ్చే సొమ్ముకు తాను గ్యారెంటీ అంటూ విజయ్ తండ్రి బోరేగౌడ భరోసా ఇచ్చాడు. ఆ తర్వాత కొన్నిరోజులకు విజయ్ తన అసలు రూపాన్ని బయటపెట్టాడు. తన ఆస్తులపై ఈడీ కేసు నమోదు చేసిందని, బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేశారంటూ నకిలీ కోర్టు కాపీలు చూపించాడు. తొలుత అవసరమని యువతి నుంచి రూ.15వేలు తీసుకున్నాడు. తర్వాత కలిసి వ్యాపారం చేద్దామని నమ్మించి యువతి పేరిట పలు బ్యాంకుల్లో అప్పులు తీసుకున్నాడు. బిజినటచవతీతీచసలో లాభం వస్తుందంటూ యువతి స్నేహితుల నుంచీ లక్షలాది రూపాయలు తీసుకున్నాడు. ఇలా విడతలవారీగా రూ.1.75 కోట్లు స్వాహా చేశాడు. డబ్బు తిరిగివ్వాలని అడిగితే ఓసారి హైకోర్టులో, మరోసారి సుప్రీంకోర్టులో కేసులున్నాయంటూ వాయిదాలు వేస్తూ వచ్చాడు. తీవ్రంగా ఒత్తిడి చేయడంతో మళ్లీ డబ్బు అడిగితే హతమారుస్తానని యువతిని బెదిరించాడు. అతడి సోషల్ మీడియా ఖాతాలను యువతి పరిశీలించగా.. అతడికి అప్పటికే పెళ్లి అయిన విషయం వెలుగులోకి వచ్చింది. అక్కగా పరిచయం చేసిన సౌమ్యనే అతని భార్య అని తెలిసింది. దీంతో మోసపోయానంటూ యువతి ఆదివారం పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన వైట్‌ఫీల్డ్ పోలీసులు కెంగేరి పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు.



# Which Direction Is Your Child's Education Moving?

## India vs United States Education System
### A Comprehensive Analysis Based on a Teachers Experience

In a rapidly changing world, education is no longer confined within national boundaries. Todayµs students are not limited to the syllabus of a single state or country. While students studying in India are increasingly interested in education systems such as that of the United States, students studying abroad are also recognizing the strengths of the Indian education system. In this context, it has become essential for parents and students to clearly understand the real differences between the education systems of these two countries. With more than two decades of experience in teaching, I (Yamsani Shiva Kumar) closely observe both the Indian and American education systems through classroom interaction, and I attempt to provide clarity on how students should prepare themselves for the future.



### Education Structure -- Two Countries, Two Approaches

In India, school education is primarily centered around Class 10 and Class 12 (Plus One and Plus Two). The board examinations conducted at these stages play a decisive role in shaping a studentµs future. Due to marks-based evaluation, competition has intensified and coaching culture has become dominant.

In contrast, the K--12 education system is followed in the United States. From Grade 9 to Grade 12 (high school), students have the flexibility to choose not only mathematics and science but also elective courses. Evaluation is based on the studentµs overall academic journey rather than a single examination.

### Examination System -- Pressure-Oriented vs Continuous Assessment

In the Indian education system, examinations are mostly annual and high-stakes. A single examination result often becomes the benchmark for a studentµs capability. While this instills discipline, it also increases psychological pressure.

In the United States, assessment follows a continuous evaluation system. Assignments, projects, lab reports, quizzes, and semester exams together determine a studentµs performance. One single day does not decide a studentµs future.


### College Admissions -- Competition in India, Holistic Approach in the USA

In India, national-level competitive examinations such as JEE Mains and NEET play a crucial role in admissions to professional courses like engineering and medicine. Lakhs of students compete using the same question paper.

In the United States, college admissions follow a holistic approach. High school grades, SAT or ACT scores, AP courses, extracurricular activities, and student-written essays together determine admission decisions.

### SAT, ACT, Olympiads, and AP Courses -- Their Role in the US Education System

SAT and ACT exams measure college readiness. These exams test thinking and reasoning skills rather than memory.



Competitive exams such as mathematics and physics Olympiads and Kangaroo contests develop logical thinking at an early age.

Courses like AP Calculus, AP Physics, and AP Chemistry provide students with exposure to college-level academics while still in high school.

### US Mathematics & Science Pathway -- Step-by-Step Learning

Math 1 → Math 2 → Math 3 → Math 4 / Pre-Calculus →

AP Calculus → AP Physics / AP Chemistry

This structured pathway builds studentsµ thinking abilities gradually and systematically.

### TEACHERS OBSERVATION -- SELF REFLECTION

(From My Classroom Experience)

At first glance, Indian Plus One--Plus Two mathematics and US Math 1--Math 4 may appear similar. However, in teaching practice, they are fundamentally different.

The Indian approach focuses on »»What question will come?µµ, whereas the American approach begins with »»Why is this concept required?µµ

Indian questions demand answers.

American questions demand thinking.

While Plus Two calculus focuses on problem-solving, AP Calculus focuses on building conceptual understanding.

Indian physics is exam-centered, whereas AP Physics and AP Chemistry are centered on scientific reasoning.

This is not a difference in intelligence---it is a difference in systems.

**Yamsani Shiva Kumar**
Physics Faculty / Senior Education Mentor/
School of Edu Approach (Run by EduApproach Professionals Pvt. Ltd.)



### Institute at a Glance

School of Edu Approach

School of Edu Approach is an educational institution established with the objective of providing instruction tailored to the curriculum, academic framework, and competitive examination requirements of students from different countries.

The institution was founded during the COVID-19 pandemic. Along with JEE Mains and NEET coaching in India, it has been offering online classes for the past four years to students from the United States and other countries, strictly aligned with their respective national curricula and competitive examinations. Currently, the institution maintains academic collaborations with reputed educational organizations in India and designs courses and teaching methodologies according to student needs. Instruction is offered in Mathematics, Physics, Chemistry, Anatomy, Computer Languages, Academic and Professional English, along with other academic subjects.

By continuously incorporating experience gained each year and staying updated with changing syllabi and examination patterns, the institution strives to deliver quality education on a consistent basis.

### MENTOR SPEAKS

- Insights from a Teachers Classroom Experience
- Over the past twenty-two years of teaching mathematics and physics, I have repeatedly observed one fact: syllabi that appear similar on the surface transform completely once teaching begins.
- Indian Plus One--Plus Two mathematics and US Math 1--Math 4 may share topics such as trigonometry, algebra, and calculus, but the approach is fundamentally different.
- The Indian system focuses on How do we solve this question?
- Memorizing formulas and writing answers quickly are necessary for examinations, but they also restrict independent thinking.
- In contrast, the US Math Pathway begins with questions such as:
- Why did this concept emerge?
- What does the graph represent?
- How does it apply in real life?
- Here, students learn to understand problems rather than merely solve them.
- This difference becomes more evident in calculus.
- In India, Plus Two calculus emphasizes extensive practice.
- In AP Calculus, focus is on limits, rate of change, and understanding why graphs behave the way they do.
- The same contrast appears in physics.
- Indian physics follows the pattern: formula → values → answer.
- AP Physics follows: concept → graph → reasoning → lab data.
- Chemistry also reflects this difference.
- Indian chemistry emphasizes reactions and numerical problems, whereas AP Chemistry focuses on particle-level explanations and experimental error analysis.
- When teaching students from both backgrounds, one thing becomes clear:
- Indian-background students solve more problems.
- AP-background students explain concepts more clearly.
- This is not a difference in intelligence.
- It is purely a difference in educational systems.
- That is why I firmly believe:
- Studying for exams is necessary,
- but studying to think is far more important.
- Only when Indian discipline is combined with American conceptual thinking can a student truly succeed at a global level.

### Editors Note


This article is not merely about marks and ranks. It is an attempt to guide students on how to think and how to prepare for the future. This Education Special is intended to provoke thoughtful reflection among parents, teachers, and students alike.

### Key Takeaways

* Indian education is strong but exam-oriented
* American education is thinking and application-oriented
* Though syllabi may look similar, teaching philosophy is different
* Global success requires understanding both systems



eduapproach@gmail.com



# బహామాస్

## అద్భుత ద్వీప సమూహ దేశంలో మా క్రూయిజ్ అనుభవం



సముద్రం, ఆకాశం, ప్రకృతి.. ఈ మూడు ఒకే చోట కలిసినట్లుగా అనిపించే అరుదైన ప్రాంతం బహమాస్. ఆ ద్వీప సమూహ దేశాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అదృష్టం ఇటీవల మాకు లభించింది.

మా అబ్బాయి జంధ్యం రాకేష్ మసాచుసెట్స్ రాష్ట్రంలోని బోస్టన్ నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయనతో పాటు నా శ్రీమతి జంధ్యం మాధవి, అబ్బాయి స్నేహితుల తల్లిదండ్రులతో కలిసి మొత్తం ఏడుగురు బహమాస్ దీవుల సందర్శనకు చక్కగా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాము. ఫ్లోరిడా రాష్ట్రంలోని మియామీ నగరం ద్వారా బహమాస్ దీవులను సందర్శించేందుకు ఎంఎస్సీ సీ--స్కేప్ క్రూయిజ్‌ను ఎంచుకున్నాము. మూడు రాత్రుల క్రూయిజ్ ప్రయాణంతో పాటు రెండు దీవుల సందర్శన ఇందులో భాగం.

బోస్టన్ నుంచి మియామీకి స్పిరిట్ ఎయిర్‌లైన్స్ విమాన టిక్కెట్లను ముందుగానే బుక్ చేసుకున్నాము. క్రూయిజ్ బుకింగ్ పూర్తైన వెంటనే, మన ఫోటోతో కూడిన ఐడీ కార్డును క్రూయిజ్ సంస్థ పంపించింది. అదే మా ప్రయాణ పాస్‌గా పనిచేసింది.

ఉదయం నాలుగు గంటలకు బోస్టన్ నుంచి బయలుదేరి లోగాన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకొని, ఉదయం 6:10కి విమానంలో ప్రయాణమయ్యాము. ఉదయం 9:40కి ఫోర్ట్ లాడర్‌డేల్ విమానాశ్రయానికి చేరుకొని, అక్కడి నుంచి టాక్సీ ద్వారా మియామీ పోర్టుకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకున్నాము.

క్రూయిజ్ సిబ్బంది ఎంతో మర్యాదపూర్వకంగా స్వాగతించి ఓడలోకి ప్రవేశం కల్పించారు. 20 అంతస్థులు కలిగిన ఎంఎస్సీ క్రూయిజ్ లెడ్ లైట్ల వెలుగుల్లో అద్భుతంగా కనిపించింది. మాకు కేటాయించిన 14వ అంతస్తు గదిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయి.

క్రూయిజ్ అంటేనే విలాసవంతమైన ప్రయాణం. వివిధ రకాల క్యాబిన్లు, బాల్కనీలు, రెస్టారెంట్లు, బఫెట్లు, వినోద కార్యక్రమాలు, థియేటర్లు, క్యాసినోలు, స్విమ్మింగ్ పూల్స్, స్పాలు, గ్లాస్ బ్రిడ్జ్, సన్ డెక్స్ -- అన్నీ ఒకే చోట. 16వ అంతస్తులో ఉన్న మార్కెట్ ప్లేస్ బఫెట్‌లో అనేక దేశాల వంటకాలు అందుబాటులో ఉన్నాయి. సుమారు 5,000 మంది పర్యాటకులు, 1,600 మంది సిబ్బంది ఈ క్రూయిజ్‌లో ఉన్నారు. మొదటి రాత్రి డిన్నర్ అనంతరం వినోద కార్యక్రమాల్లో పాల్గొని ఆనందించాము.

### నస్సావు -- బహమాస్ రాజధాని

మరుసటి రోజు ఉదయం నస్సావు ఓడరేవుకు చేరుకున్నాము. బహమాస్ అధికారిక నామం "కామన్వెల్త్ ఆఫ్ ద బహమాస్". అట్లాంటిక్ మహాసముద్రంలో ఉన్న ఈ ద్వీప దేశం 1973లో స్వతంత్ర దేశంగా అవతరించింది. రాజధాని నస్సావు న్యూ ప్రావిడెంట్ ద్వీపంలో ఉంది.

తెల్లటి ఇసుక బీచ్‌లు, నీలి--ఆకుపచ్చ నీళ్లు, ఆధునిక రిసార్టు, చారిత్రక కట్టడాలు -- నస్సావు నగరం పర్యాటకులకు స్వర్గధామం. టాక్సీ ద్వారా సైట్ సీయింగ్ ప్రారంభించాము.

మొదటగా పారడైజ్ ఐలాండ్‌లోని ప్రసిద్ధ అట్లాంటిస్ రిసార్ట్‌ను సందర్శించాము. విలాసవంతమైన టవర్లు, ఆక్వా వెంచర్ వాటర్ పార్క్, 'ది డిగ్' అక్వేరియం పర్యాటకులను ఆకట్టుకుంటాయి. అనంతరం చారిత్రాత్మక 'క్వీన్ స్టేర్‌కేస్', ఫోర్ట్ మోంటాగు కోటను సందర్శించాము. సున్నపురాయితో నిర్మించిన ఈ కట్టడాలు బహమాస్ చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తాయి.

రమ్ కేక్ ఫ్యాక్టరీ, గ్రే క్లిఫ్ చాక్లెట్ ఫ్యాక్టరీలు సందర్శించి స్థానిక రుచులను ఆస్వాదించాము. నస్సావు బోటానికల్ గార్డెన్‌లో 600కు పైగా ఉష్ణ మండల వృక్షజాతులు చూడడం ప్రత్యేక అనుభూతి. పార్లమెంట్ స్క్వేర్, స్ట్రా మార్కెట్‌లో షాపింగ్ అనంతరం జంకనూ, సాండర్స్ బీచ్‌ల అందాలను ఆస్వాదించి సాయంత్రానికి తిరిగి క్రూయిజ్‌కు చేరుకున్నాము.

### ఓషన్ కే -- మానవ నిర్మిత స్వర్గం

మరుసటి రోజు ఉదయం క్రూయిజ్ ఓషన్ కే ఎంఎస్సీ మెరైన్ రిజర్వ్‌కు చేరుకుంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత ద్వీపం. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా వేలాది మొక్కలు నాటి అభివృద్ధి చేసిన ఈ ద్వీపం నిజంగా ప్రకృతి స్వర్గంలా ఉంది.

ఎనిమిది బీచ్‌లు, లైట్ హౌస్, సరస్సులు, నడక మార్గాలు, రెస్టారెంట్లు -- అన్నీ అద్భుతంగా రూపుదిద్దుకున్నాయి. లైఫ్ గార్డుల పర్యవేక్షణతో సురక్షిత వాతావరణం కనిపించింది. మధ్యాహ్నం లంచ్ అనంతరం ద్వీపమంతా కాలినడకన తిరుగుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించాము.

సాయంత్రం క్రూయిజ్ బయలుదేరే వేళ లైట్ హౌస్ షో అబ్బురపరిచింది. ఆ రాత్రి ప్రత్యేకంగా నిర్వహించిన 'వైట్ నైట్ షో'లో తెల్లని దుస్తులు ధరించి పర్యాటకులు, సిబ్బంది కలిసి పాల్గొనడం మరపురాని అనుభూతి.

మరుసటి రోజు ఉదయం ప్రయాణం ముగించుకొని తిరిగి మియామీ నుంచి బోస్టన్ చేరుకున్నాము. మూడు రోజుల ఈ క్రూయిజ్ ప్రయాణం మా జీవితంలో చిరస్థాయిగా మిగిలిపోయే మధుర జ్ఞాపకంగా నిలిచింది.

**- డా. జంధ్యం మధుకర్**
**కరీంనగర్**












# కివీస్ కొత్త చరిత్ర

## 2-1తో భారత గడ్డపై తొలి సిరీస్
## మూడో వన్డేలో విజయం
## మిచెల్, ఫిలిప్స్ శతక మోత
## విరాట్ సెంచరీ వృధా

ఇండోర్: భారత్‌తో మూడు వన్డేల సిరచెవతీతీచసను న్యూజిలాండ్ 2-1తో చేజిక్కించుకుంది. కివీస్ భారతగడ్డపై ఇదే తొలి వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. మూడో వన్డేలో కివీస్ గెలుపులో డారిల్ మిచెల్ (131 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 137), గ్లెన్ ఫిలిప్స్ (88 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 106) సెంచరీలతో కీలక పాత్ర పోషించారు. భారత్ భారీ ఛేదనలో విరాట్ కోహ్లీ (108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 124) శతక పోరాటంతో చివరి వరకు నిలిచినా ఫలితం లేకపోయింది. దీంతో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో కివీస్ 41 రన్స్‌తో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కివీస్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 337 పరుగులు చేసింది. అర్ష్‌దీప్, హర్షిత్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో భారత్ 46 ఓవర్లలో 296 రన్స్‌కు ఆలౌటైంది. హర్షిత్ (52), నితీశ్ (53) అర్ధసెంచరీలతో రాణించారు. క్లార్క్, ఫౌక్స్‌లకు మూడేసి, లెనాక్స్‌కు 2 వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా మిచెల్ నిలిచాడు.

విరాట్ పోరాటం

భారీ ఛేదనలో విరాట్ కోహ్లీ శతక పోరాటంతో ఆకట్టుకున్నాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా క్రీజులో పట్టు వదలకుండా నిలిచాడు. తనకు నితీశ్ నుంచి సహకారం లభించడంతో ఐదో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం లభించింది. చివర్లో హర్షిత్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏడో వికెట్‌కు ఏకంగా 99 రన్స్ సమకూరడంతో విజయంపై ఆశలు చిగురించాయి. కానీ కివీస్ బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి మ్యాచ్‌ను వశం చేసుకున్నారు. ఓపెనర్ రోహిత్ (11) ఈసారీ విఫలం కాగా.. కెప్టెన్ గిల్ (23) జోరు కాసేపే అయ్యింది. వీరికి తోడు శ్రేయాస్ (3), రాహుల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లడం దెబ్బతీసింది. ఈ స్థితిలో విరాట్-నితీశ్




కివీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. నితీశ్ ఆరంభంలో ఆచితూచి ఆడాడు. ఆ తర్వాత పుంజుకుని వన్డేల్లో తొలి ఫిఫ్టీని కూడా పూర్తి చేసుకున్నాడు. అయితే కాసేపటికే అతడిని క్లార్క్ అవుట్ చేయడం, జడేజా (12) విఫలం కావడంతో కివీస్ పైచేయి సాధించింది. కానీ తొమ్మిదో నెంబర్ బ్యాటర్ హర్షిత్ ఎడాపెడా షాట్లు బాదాడు. అటు కోహ్లీ 91 బంతుల్లోనే కెరీర్‌లో 54వ సెంచరీ పూర్తి చేశాడు. 43వ ఓవర్‌లో హర్షిత్ 4,6 విరాట్ 6తో 21 రన్స్ సమకూరాయి. అయితే వరుస బంతుల్లో హర్షిత్, సిరాజ్ (0)ను ఫౌక్స్ అవుట్ చేయగా.. మరో ఓవర్ వ్యవధిలోనే విరాట్, కుల్దీప్ వెనుదిరిగారు. దీంతో మరో 24 బంతులుండగానే కివీస్ మ్యాచ్‌ను విజయంతో ముగించింది.

### శతకాల బాదుడు

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఇన్నింగ్స్‌లో మరోసారి డారిల్‌మిచెల్ కీలకంగా నిలిచాడు. ఈసారి అతడికి ఫిలిప్స్ నుంచి సహకారం లభించింది. దాదాపు 31 ఓవర్లపాటు క్రీజులో ఆధిపత్యం ప్రదర్శించడమే కాకుండా ఇద్దరూ శతకాలతో చెలరేగారు. వీరి జోరుతో నాలుగో వికెట్‌కు ఏకంగా 219 పరుగుల భారీ భాగస్వామ్యం ఏర్పడడం విశేషం. అంతకుముందు సిరచెవతీతీచసలో తొలి మ్యాచ్ ఆడిన పేసర్ అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ఓపెనర్ యంగ్‌ను డకౌట్ చేశాడు. మరో ఓపెనర్ కాన్వే (5)ను హర్షిత్ మూడో ఓవర్‌లో అవుట్ చేయగా.. మిచెల్-యంగ్ జోడీ మూడో వికెట్‌కు 53 పరుగులు జోడించారు. ఆ తర్వాత ఫిలిప్స్ ఆరంభంలో కాస్త నెమ్మదిగానే ఆడినా.. కుదురుకున్నాక భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అటు మిచెల్ అసాధారణ ఫామ్ కొనసాగిస్తూ సిరచెవతీతీచసలో వరుసగా రెండో శతకం అందుకున్నాడు. చివరికి 44వ ఓవర్‌లో ఫిలిప్స్‌ను అర్ష్‌దీప్ అవుట్ చేయడంతో భారత్‌కు రిలీఫ్ దక్కింది. తర్వాతి ఓవర్‌లోనే మిచెల్ వెనుదిరగడంతో చివరి వికెట్లు వేగంగా నేలకూలాయి.

### స్కోరుబోర్డు

న్యూజిలాండ్: కాన్వే (సి) రోహిత్ (బి) హర్షిత్ 5, నికోల్స్ (బి) అర్ష్‌దీప్0, యంగ్ (సి) జడేజా (బి) హర్షిత్ 30, మిచెల్ (సి) కుల్దీప్(బి) సిరాజ్ 137, ఫిలిప్స్ (సి) రాహుల్ (బి) అర్ష్‌దీప్ 106, బ్రేస్‌వెల్ (నాటౌట్) 28, హేయ్ (ఎల్బీ) కుల్దీప్ 2, ఫౌక్స్ (సి) కుల్దీప్ (బి) అర్ష్‌దీప్ 10, క్లార్క్ (బి) హర్షిత్ 11, జేమిసన్ (నాటౌట్) 0 ఎక్స్ట్రాలు: 8 మొత్తం: 50 ఓవర్లలో 337/8. వికెట్ల పతనం: 1-5, 2-5, 3-58, 4-277, 5-283, 6-286, 7-304, 8-327. బౌలింగ్: అర్ష్‌దీప్ 10-1-63-3, హర్షిత్ 10-0-84-3, సిరాజ్ 10-0-43-1, నితీశ్ 8-0-53-0, కుల్దీప్ 6-0-48-1, జడేజా 6-0-41-0.

భారత్: రోహిత్ (సి) క్లార్క్ (బి) ఫౌక్స్ 11, గిల్ (బి) జేమిసన్ 23, విరాట్ (సి) మిచెల్ (బి) క్లార్క్ 124, శ్రేయాస్(సి) ఫౌక్స్ (బి) క్లార్క్ 3, రాహుల్ (సి) ఫిలిప్స్ (బి) లెనాక్స్1, నితీశ్ (సి) యంగ్(బి) క్లార్క్ 53, జడేజా (సి) యంగ్ (బి) లెనాక్స్ 12, హర్షిత్ (సి) నికోల్స్(బి) ఫౌక్స్ 52, సిరాజ్ (సి) హేయ్ (బి) ఫౌక్స్ 0, కుల్దీప్(రనౌట్) 5, అర్ష్‌దీప్ (నాటౌట్) 4, ఎక్స్ట్రాలు: 8 మొత్తం: 46 ఓవర్లలో 296 ఆలౌట్. వికెట్ల పతనం: 1-28, 2-45, 3-68, 4-71, 5-159, 6-178, 7-277, 8-277, 9-292, 10-296. బౌలింగ్: జేమిసన్ 9-0-58-1, ఫౌక్స్ 9-0-77-3, క్లార్క్ 9-0-54-3, లెనా క్స్ 10-0-42-2, మిచెల్ 1-0-10-0, ఫిలిప్స్ 8-0-54-0.

# హుస్నాబాద్ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

**హుస్నాబాద్‌లో సంక్షేమ పథకాల జోరు**
**ఒక్కరోజే 372 మందికి ఇందిరమ్మ ఇళ్లు**
**మహిళలకు చీరలు, రూ.1.13 కోట్ల వడ్డీలేని రుణాలు**
**సన్నబియ్యం, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ**
**ఆసుపత్రి, పీజీ కాలేజీ, ఇండస్ట్రియల్ పార్క్ రానున్నాయి**
**గౌరవెల్లి ప్రాజెక్ట్‌తో ప్రాంత అభివృద్ధి**
**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ హైమావతితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తొలుత సిద్దిపేట రోడ్డులోని పట్టణ ప్రవేశ ద్వారం వద్ద 'నమస్తే' విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ రహదారిపై ఏర్పాటు చేస్తున్న క్రీడాకారుల విగ్రహాల పనులను పరిశీలించారు.

## లబ్ధిదారులకు వరాల జల్లు

పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. ఒకే రోజు 372 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని కానీ మా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. ఇల్లు కట్టుకునే వారికి 8 ట్రిప్పుల ఇసుకను ఉచితంగా అందిస్తాం అని ప్రకటించారు. అలాగే 3,520 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.1.13 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను, 57 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

## అభివృద్ధి పథంలో హుస్నాబాద్

పట్టణ మౌలిక సదుపాయాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. వైద్య, విద్య అభివృద్ధికి 250 పడకల ఆసుపత్రి నిర్మాణం, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే నాలుగు లేన్ల రహదారి, బస్టాండ్ అభివృద్ధి, రింగ్ రోడ్డు ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, అర్బన్ ఫారెస్ట్ పార్క్, సర్వాయి పాపన్న కోటల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.

## ప్రజల అభీష్టం మేరకే జిల్లా మార్పు

హుస్నాబాద్‌ను గతంలో బలవంతంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని, ప్రజల ఆకాంక్ష మేరకు రిటైర్డ్ జడ్జి నివేదిక ఆధారంగా తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని మంత్రి పునరుద్ఘాటించారు. ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ పన్నుల విషయంలో ప్రజలపై భారం పడకుండా సమీక్షిస్తామని హామీ ఇచ్చారు.

## టికెట్ల కేటాయింపుపై స్పష్టత

రాబోయే ఎన్నికల్లో స్థానిక నాయకుల పనితీరుపై రాష్ట్రస్థాయిలో సర్వేలు జరుగుతున్నాయని, గెలుపు గుర్రాలకే టికెట్లు దక్కుతాయని మంత్రి పేర్కొన్నారు. పార్టీ నిర్ణయమే ఫైనల్ అని, అభ్యర్థులు వార్డుల్లో తిరుగుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, ఆర్డీవో రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడమ్ లింగమూర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, తహసీల్దారు లక్ష్మారెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, నాయకులు చిత్తరి రవీందర్, వద్దేపల్లి వెంకటరమణ, వెన్నె రాజు, గట్టు రామకృష్ణ, మైదంశెట్టి వీరన్న, భూక్య రమేష్ నాయక్, లావుడియా బిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ కమిషనర్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా



## అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

సిద్దిపేట, జనతా న్యూస్ : సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్రీమతి ఎస్. రష్మీ పెరుమాల్ పేరుతో సోషల్ మీడియాలో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించిన ఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన పోలీస్ శాఖ వెంటనే స్పందించి ప్రజలను అప్రమత్తం చేసింది. పోలీస్ కమిషనర్ పేరుతో ఉన్న ఈ ఫేక్ ఖాతాకు పోలీస్ శాఖకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఆ ఖాతా ద్వారా ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపడం, సందేశాల ద్వారా డబ్బులు లేదా వ్యక్తిగత సమాచారం కోరే అవకాశముందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రయత్నాలకు ప్రజలు స్పందించవద్దని హెచ్చరించారు. ఈ ఘటనపై ఇప్పటికే సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ ఖాతా వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. సోషల్ మీడియా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఖాతాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## కొమురవెల్లి జాతర బందోబస్తు పరిశీలించిన కమిషనర్

ఇదే రోజు సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి జాతరను పురస్కరించుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్ పరిశీలించారు. ఆలయ పరిసరాలు, క్యూ లైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ల నిర్వహణ, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. జాతర ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ ఏసీపీ నర్సింలు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బానోతు రమేష్, ఎస్ఐ మహేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీల పంపిణి

జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని రేగులపల్లి గ్రామంలో గల క్రీడాకారులకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారం శ్రీనివాస్ ఆదివారం ఏకరూప జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, క్రమశిక్షణ పెరుగుతుందని, గ్రామీణ యువత మండల స్థాయి, జిల్లాస్థాయి , రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని , క్రీడా రంగానికి నిధులు కేటాయించాలని సూచించారు.



# కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

## జనవరి 20న కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ప్రక్రియ ప్రారంభం

కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దరఖాస్తుల స్వీకరణకు సిద్ధమైంది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జనవరి 20, మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కార్పొరేటర్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ప్రారంభించనున్నారు. నగరంలోని 66 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహుల నుంచి దరఖాస్తులను రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ స్వీకరించనున్నట్లు తెలిపారు.

కరీంనగర్ నగర పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని ఆసక్తి ఉన్న అర్హత గల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమకు అనుకూలమైన డివిజన్ నుంచి దరఖాస్తులు సమర్పించాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీని మరింత బలోపేతం చేసేలా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జనత న్యూస్ బెజ్జంకి : ఎస్టీయూ బెజ్జంకి మండల శాఖ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, పేద, బడుగు బలహీనవర్గాల విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, అసోసియేట్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు నా రోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి రాజమల్లు, ఉపాధ్యాయులు ఐ.విద్య, కే.సతీష్, బిగుల్ల బాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట10వార్డ్‌లో పారిశుద్ధ పనుల ప్రారంభం



జనత న్యూస్ బెజ్జంకి: మండలంలోని బేగంపేట గ్రామంలో 10వ, వార్డు సభ్యులు పిట్టల అంజయ్య, యువ నాయకులు పిట్టల అరుణ్ ల విజ్ఞప్తి మేరకు ఆదివారం గ్రామ సర్పంచ్ ఎల విజయ శ్రీనివాస్ లు పారిశుద్ధ కార్మికుల చే మోరీలు తీయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు పిట్టల అంజయ్య మాట్లాడుతూ 10 వ, వార్డ్ పారిశుద్ధ పనులకు సంబంధించిన విషయాన్ని గ్రామ సర్పంచి దృష్టికి తీసుకెళ్లడంతో, తక్షణమే స్పందించి పనులు ప్రారంభించినందుకు వార్డ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.


# పరిషత్ స్థానాలపై నజర్ పెట్టిన మండల బిజెపి




జనత న్యూస్ బెజ్జంకి: మండల కేంద్రంలో ఆదివారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన, పోలింగ్ బూత్ నిర్మాణ అభియాన్ మండల కార్యశాల కార్యక్రమంలో, ముఖ్య అతిథులుగా మండల ఇన్చార్జి మరియు బిజెపి జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజలందరి మనసులో బిజెపి పార్టీ బలంగా ఉందని, రానున్న పరిషత్ ఎన్నికల్లో అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఎగరవేయాలని, దీనికి ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, గుగ్గిళ్ళ సర్పంచ్ గుగ్గిళ్ళ మల్లేశం, అభియాన్ మండల కన్వీనర్ బుర్ర మల్లేశం గౌడ్, కోకన్వీనర్ బండిపెల్లి సునీత గౌడ్ , వివిధ గ్రామాల బిజెపి నాయకులు, వివిధ గ్రామాల బిజెపి పార్టీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోయర్ మానేర్ డ్యాం వద్ద వలస పక్షుల సంరక్షణకు ప్రజల సహకారం అవసరం

## డ్రోన్‌లు, ఫోటోగ్రఫీ నిషేధం. అటవీ శాఖ హెచ్చరిక




కరీంనగర్, జనతా న్యూస్ : లోయర్ మానేర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో ఈ కాలంలో పెద్ద సంఖ్యలో వలస పక్షులు ఆశ్రయం పొందుతున్నట్లు అటవీ శాఖ గుర్తించింది. సహజ జీవన విధానంలో ప్రశాంత వాతావరణం అత్యంత అవసరమైన ఈ పక్షుల సంరక్షణకు ప్రజల సహకారం అవసరమని జిల్లా అటవీ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అటవీ అధికారి బాలమణి, ఐఎఫ్ఎస్ (డీఎఫ్‌వో) ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. వలస పక్షులను డ్రోన్ కెమెరాలు, మొబైల్ ఫోన్లు, డిజిటల్ కెమెరాలు తదితర పరికరాలతో ఫోటోలు లేదా వీడియోలు తీయరాదని ఆమె స్పష్టం చేశారు. ఇలాంటి చర్యల వల్ల పక్షుల్లో భయాందోళనలు ఏర్పడి, వాటి సహజ జీవనానికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. అలాగే పక్షుల నివాస ప్రాంతాలకు దగ్గరగా వెళ్లడం, పెద్ద శబ్దాలు చేయడం, గాలి పటాలను (కైట్స్) ఎగర వేయడం వంటి చర్యలు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. పక్షులను అశాంతికి గురి చేసే ఏ చర్యలకైనా పాల్పడితే వన్యప్రాణి సంరక్షణ చట్టం--1972 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ బాధ్యతతో వ్యవహరించి వలస పక్షుల సంరక్షణకు తోడ్పడాలని, సహజ పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది.

# కమనీయంగా మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం

**స్వయంభూ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి**





గన్నేరువరం, జనతా న్యూస్ : జనవరి 18 : గన్నేరువరం మండలం మైలారం గ్రామంలోని స్వయంభూ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో కమనీయంగా జరిగింది. ఈ కల్యాణోత్సవానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే వెంట గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు దుడ్డు మల్లేశం, రాజు, పరుషరాములు, ఓదెలు, విలాసాగర్ కోటి, తిరుపతి, వడ్లాల నరసయ్య, యాస్వాడ తిరుపతి, అనంత రెడ్డి, మార్గం మల్లేశం, చంద్రయ్య, డాక్టర్ ఆంజనేయులు, రాజేశ్వరి, పురంశెట్టి బాలయ్య, గవ్వ వీరయ్య, ఉదయ్ రెడ్డి, కొమరయ్యతో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా కటుకం తిరుపతి

**ఏకగ్రీవంగా ఎన్నిక - ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం**

గన్నేరువరం, జనతా న్యూస్ : గన్నేరువరం మండల సర్పంచుల ఫోరం చైర్మన్‌గా యాస్వాడ గ్రామ సర్పంచ్ కటుకం తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మండల సర్పంచుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో చొక్కారావుపల్లె సర్పంచ్ ఏ. గోపాల్ రెడ్డి, కాసీంపేట సర్పంచ్ కర్నే చంద్రయ్య, హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజి రెడ్డి, గోపాల్పూర్ సర్పంచ్ ఆకుల కవిత--సంతోష్, చీమలకుంటపల్లి సర్పంచ్ జంగిటి ప్రకాష్, గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ--కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్ సర్పంచ్ చింతల అనితా--ఉమారాణి, సాంబయ్యపల్లి సర్పంచ్ గడ్డం రమ్య--ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఫోరం చైర్మన్ కటుకం తిరుపతిని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అలువాల కోటి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

**మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీల పాత్ర పోషించాలి: నాయకుల పిలుపు**




కరీంనగర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లా కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృపాసాగర్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో--ఇంచార్జ్ రోష్ని జైస్వాల్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పడాల రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందని వారు పేర్కొన్నారు. అలాగే ఓటు చోరీ అంశాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ చట్టానికి సంబంధించి మహాత్మా గాంధీ పేరును మార్చేలా బీజేపీ మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. ఈ అంశాలపై ప్రజలకు స్పష్టత కల్పిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యు-ువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. 'విత్ ఐవైసీ' యాప్ వినియోగం, సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై కూడా నాయకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. యువతను సంఘటితం చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కొమ్ము జోహార్, రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్‌తో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వీబీ--జీ రామ్ జీ' చట్టం లక్ష్యం మెరుగైన ఫలితాలే

**కనీస వేతనాలకు పూర్తి రక్షణ: మారుతి కిరణ్ కుమార్ బోనేటి**




కరీంనగర్, జనతా న్యూస్ : 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ)'గా పిలవబడుతున్న 'వీబీ--జీ రామ్ జీ' చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ లభిస్తుందని, పాత ఎంజీఎనచవతీతీచర్జీఏ చట్టాన్ని ఈ కొత్త చట్టం నీరుగార్చడం లేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి స్పష్టం చేశారు. ఆదివారం బిజెపి జిల్లా శాఖ, ప్రోగ్రాం కో జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా రైకుర్తిలోని సాయి మహాలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన 'వీబీ--జీ రామ్ జీ చట్టం--2025' జిల్లా కార్యశాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాన్ని 2047 నాటికి 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దే దిశగా రూపొందించిన స్పష్టమైన ప్రణాళికలో భాగంగానే ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానిస్తూ ఉపాధి కల్పన, సుస్థిర--సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలో 'వీబీ--జీ రామ్ జీ' చట్టం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతం, గ్రామస్థాయిలో ప్రాథమిక సదుపాయాల కల్పనే ఈ చట్టం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మూడు అంచెల్లోనూ అధికారిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణకు ఈ చట్టం మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా జిల్లా స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థను మరింత మెరుగుపరిచినట్లు వివరించారు. నిబంధనల ఆధారంగా రాష్ట్రాలకు నిధుల కేటాయింపు విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా కేంద్రం--రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తి బలపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు 100 రోజుల ఉపాధి హామీ ఉండగా, కొత్త చట్టం ద్వారా 125 రోజుల వరకు పని కల్పించే హామీ ఉంటుందని తెలిపారు. నిర్ణీత కాలంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేసినట్లు చెప్పారు. పథకాలు కేవలం కేంద్ర స్థాయిలోనే రూపొందిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ, గ్రామసభ స్వయంగా తమ గ్రామ అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తాయని, ఎలాంటి పనులు చేయాలన్నది గ్రామస్థాయిలోనే నిర్ణయి-ంస్తారని వివరించారు. కుటుంబాల నమోదు, ఉపాధి హామీ కార్డుల జారీ, పని దరఖాస్తుల స్వీకరణ, పథకాల అమలు వంటి బాధ్యతలు గ్రామపంచాయతీలకే ఉంటాయని తెలిపారు. కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామపంచాయతీల ద్వారానే అమలు చేస్తారని పేర్కొన్నారు. 'వీబీ--జీ రామ్ జీ' చట్టాన్ని ప్రవేశపెట్టడమంటే ఎంజీఎనచవతీతీచర్జీఏను రద్దు చేయడం కాదని, మెరుగైన ఫలితాల కోసం చేసిన అవసరమైన సవరణ చర్యగా దీనిని చూడాలని ఆయన అన్నారు. ప్రజలకు మేలు జరిగే అంశాలు కాంగ్రెస్□కు నచ్చకపోవడమే ఈ చట్టంపై దుష్ప్రచారం, అసత్య ప్రచారాలకు కారణమని ఆయన విమర్శించారు. ప్రజలు ఈ చట్టంపై అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, కన్నబోయిన ఓదెలు, రంగు, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి, ఆకుల రాజేందర్□తో పాటు జిల్లా, మండల నాయకులు, ప్రోగ్రాం కన్వీనర్లు, కో--కన్వీనర్లు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభకు భారీగా తరలిన శ్రేణులు

**కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్థానంపై నాయకుల సుదీర్ఘ ప్రసంగాలు**




కరీంనగర్, జనతా న్యూస్ : ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా నుంచి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ ప్రజా సంఘాల శ్రేణులు భారీగా తరలి వెళ్లారని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. ఖమ్మం నగరంలోని ఎస్సార్ అండ్ బీజీఎన్నార్ మైదానంలో జరిగిన ఈ బహిరంగ సభ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి. రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు నలభై దేశాలకు చెందిన అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు, జాతీయ--రాష్ట్ర స్థాయి నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. లక్షలాది మందితో నిర్వహించిన ఈ బహిరంగ సభలో కమ్యూనిస్టు ఉద్యమం వందేళ్ల ప్రస్థానంలో చేపట్టిన అనేక పోరాటాలు, ఉద్యమాలు, వాటి ద్వారా సాధించిన విజయాలను వక్తలు సుదీర్ఘంగా వివరించారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్రంలో సిపిఐని మరింత బలోపేతం చేయాలన్న దిశగా నిరంతర పోరాటాలు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారని పంజాల శ్రీనివాస్ తెలిపారు.ల ఈ సభకు కరీంనగర్ జిల్లా నుంచి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులతో పాటు జిల్లా వ్యాప్తంగా దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు.

# మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రం అందజేత**



కరీంనగర్, జనతా న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న డైరీ ఆవిష్కరణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు నేతృత్వంలో సంఘం బాధ్యులు ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ నెల 25వ తేదీన సికింద్రాబాదులో జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్ట పురుషోత్తం రావు మాట్లాడుతూ, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన మున్నూరు కాపు సర్పంచ్‌లను సన్మానించనున్నట్లు తెలిపారు. బహుజనుల రాజ్యాధికార సాధన కోసం కాపు సమాజం సమిష్టిగా కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఈసంపల్లి వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళారపు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు కూరగాయల తిరుపతి, కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్, నాయకురాలు కన్జర్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com